ప్రజాశక్తి

శుక్రవారం 28 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నేడు ప్రజాందోళనలు

- కృష్ణాజిల్లా వ్యాప్తంగా విద్యుత్ భారాలపై నిరసనలు
- ఇళ్లు, ఇళ్లస్థలాల సమస్యలపై విజయవాడ కలెక్టరేట్ వద్ద మహాధర్నా
- స్థానిక, ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా చైతన్యయాత్రలు

ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్యయాత్రల్లో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారానికి శుక్రవారం నిరసనలు, మహాధర్నాలు నిర్వహించనున్నారు. విద్యుత్ భారాలపై కృష్ణాజిల్లాలోని సబ్ స్టేషన్లు, విద్యుత్ సంస్థ కార్యాలయాలు, ముఖ్యకూడళ్లలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పట్టాలు, రిజిస్ట్రేషన్ల సమస్యలపై ఎన్‌టిఆర్ కలెక్టరేట్ వద్ద మ్యూజియం రోడ్డులో మహాధర్నా నిర్వహించనున్నారు.

జాగా కోసం పోరు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడలో ఈ నెల 8న సిపిఎం ప్రజా చైతన్యయాత్ర ప్రారంభమైంది. దీనిలో భాగంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం 'చలో కలెక్టరేట్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మూడు నియోజకవర్గాల పరిధిలో 20 రోజుల పాటు ప్రచారాన్ని నిర్వహించారు. దళాలుగా ఏర్పడి స్థానిక సమస్యలపై కరపత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. జనావాస ప్రాంతాల్లో గ్రూపు మీటింగ్‌లు నిర్వహించారు. ఇళ్ల సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ పేదలు, మధ్యతరగతి ప్రజలకు అర్జీలను ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 12 వేలకు పైగా అర్జీలను ప్రజలతో పూర్తి చేయించారు.

దశాబ్దాలు గడుస్తున్నాయి... పాలకులు మారుతున్నారు... పేదలకు, మధ్యతరగతి ప్రజలకు మాత్రం ఇళ్లు, (మిగతా 2లో)

విద్యుత్ భారాలు... తిష్టేసిన సమస్యలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టింది. ప్రజలపై ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో భారాలను మోపుతోంది. కృష్ణాజిల్లాలో మొత్తం 7,53,809 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. 6,21,578 గృహ విద్యుత్ వినియోగదారులున్నారు. నెలకు సగటున 5,95,35,043 యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. ఈ మొత్తానికి అసలు ఛార్జీలతో పాటు కూటమి ప్రభుత్వం విధించిన అదనపు సర్దుబాటు భారాలను విద్యుత్ వినియోగదారులు మోయాల్సి వస్తోంది. జిల్లాలోని వినియోగదారులపై సగటున నెలకు రూ.45 కోట్ల వరకు భారం (మిగతా 2లో)

మెట్రో భూసేకరణపై ప్రత్యేక దృష్టి

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ మెట్రో భూసేకరణ ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామని, ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎంఆర్‌సీఎల్) అందించిన ప్రతిపాదనల ప్రకారం ఉమ్మడి తనిఖీలకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం జరిగిన మెట్రోరైలు కార్పొరేషన్ బోర్డు సమావేశానికి వర్చువల్‌గా కలెక్టర్ హాజరయ్యారు. సమావేశంలో మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణ సంబంధిత అంశాలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఫేజ్-1 విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామన్నారు. ఫేజ్-1 కారిడార్ 1ఏ (గన్నవరం-పీఎన్‌బీఎస్), కారిడార్ 1బీ (పీఎన్‌బీఎస్-పెనమలూరు) భూ సేకరణ ప్రక్రియలో భాగంగా వివిధ శాఖల అధికారుల ఉమ్మడి తనిఖీలు, నిధుల అంచనాలతో నివేదిక రూపకల్పన, సామాజిక ప్రభావ అంచనా (ఎస్ఐఏ) అధ్యయనం తదితరాలకు చొరవ చూపడం జరుగుతోందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వరకు చూస్తే విజయవాడ సెంట్రల్, విజయవాడ ఉత్తర, విజయవాడ తూర్పు, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో దాదాపు పది ఎకరాల సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

సిసి కెమెరాలతో నేరాలు అదుపు

- హోం మంత్రి అనిత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపు చేయవచ్చని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సురక్ష కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 506 సిసి కెమెరాలను జగ్గయ్యపేట సమీపంలోని బి కన్వెన్షన్ హాల్లో డిజిపి హరీష్ కుమార్ గుప్తాతో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ గత ప్రభుత్వం పోలీస్ శాఖను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. హోం మంత్రిగా తాను బాధ్యతలు స్వీకరించిన రోజున పోలీస్ శాఖ పరిస్థితి చూసి భయపడ్డానని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీతో పోలీస్ శాఖను సమర్థంగా నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ

మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

చిన్న సంఘటన జరిగినా టెక్నాలజీ ద్వారా వెంటనే ఛేదిస్తున్నామని చెప్పారు. సిసి కెమెరాల ద్వారా నేరాలను అదుపు చేయడమే కాకుండా ప్రజలకు మెరుగైన భద్రత అందుతుందన్నారు. త్వరలో నందిగామతో పాటు తన సొంత నియోజకవర్గంలోనూ సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ తమ ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఫోక్సో కేసులో (మిగతా 2లో)

28-3-2025 శుక్రవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.25
29-03-2025 శనివారం
సహర్ (ఉదయం) : 4.47

నాటుసారా రహితంగా కృష్ణాను మారుద్దాం

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మే ఒకటో తేదీ నాటికి కృష్ణాజిల్లాను మొట్టమొదటి నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు రెవెన్యూ ఎక్సైజ్, పోలీస్ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన కార్యక్రమంపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నాటుసారాపై ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటుసారాను నిర్మూలించడానికి నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి నాటుసారా వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక ఆర్థిక దుష్ప్రభావాలను వివరిస్తారన్నారు. 2016లో నవోదయం చేపట్టినప్పుడు ఎక్సైజ్ మంత్రిగా తాను 13 జిల్లాలకు 11 జిల్లాలను నాటుసారా రహిత జిల్లాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. నాటుసారా కాసే వారిని గుర్తించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా, సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆదుకుంటామని చెప్పారు. ఈ సారి బడ్జెట్లో నవోదయం కార్యక్రమానికి పది కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ

నవోదయం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

గ్రామాల్లో నాటుసారా కాసినా, అమ్మినా నేరంగా పరిగణించాలన్నారు. అవసరమైతే పీడీ చట్టాన్ని కూడా జాగ్రత్తగా బనాయించాలన్నారు. ఇందుకోసం సచివాలయం, అంగనవాడి, ఎఎన్ఎం తదితర సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో 8 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, వాటిని మారుమూల ప్రాంతాల్లో ఎవరు ఎక్కడ (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

జాగా కోసం పోరు

ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రకటనలకే పరిమితమవుతోంది. విజయవాడలోని ఆయా ప్రాంతాల్లో పూర్తయిన గృహాలను ఏళ్ల తరబడి లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో అవి దెబ్బతింటున్నాయి. అసాంఘిక శక్తులకు నిలయాలుగా మారాయి. జక్కంపూడిలో ఆరు వేల టిడ్కో గృహాలు, సింగ్‌నగర్ వాంబేకాలనీ, వన్‌టౌన్ కబేళా ప్రాంతాల్లో నాలుగు వేలకు పైగా జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం గృహాలు లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. 57 ఎకరాల డిస్నీల్యాండ్, 25 ఎకరాల రైల్వే స్థలం, మరో 25 ఎకరాల చెత్త డంపింగ్ స్థలాన్ని పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. అత్యంత విలువైన ఈ స్థలాలపై రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దల కన్ను పడింది. విజయవాడ నగరంలో కాయకష్టం చేసుకుంటూ దశాబ్దాల తరబడి నివాసాలుంటున్నా గజం జాగా లేని అభాగ్యులెందరో ఉన్నారు. కూలీనాలీ చేసుకుంటూ, అరకొరగా వచ్చే డబ్బులతో పెరిగిన ధరలతో కుటుంబాలను గడుపుకోవడమే కష్టమైన తరుణంలో సొంత ఇల్లు వారికి కలగానే మిగిలింది. ఈ నేపథ్యంలో సిపిఎం, ఇతర సంఘాలు ఆయా సందర్భాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా సుమారు 1.25 లక్షల మందికి పైగా సొంత ఇల్లు, స్థలం లేని వారుగా గుర్తించారు. అంతేగాక ఇళ్ల రిజిస్ట్రేషన్, పట్టాల సమస్య దశాబ్దాల తరబడి పరిష్కారం కావడం లేదు. నగరంలోని 16 డివిజన్ల పరిధిలో 40 వేల కుటుంబాలకు పైగా కొండ ప్రాంతాల్లో నివాసముంటున్నారు. ఈ నివాసాల్లోని అత్యధిక గృహాలకు రిజిస్ట్రేషన్ సమస్య ఉంది. వన్‌టౌన్‌లోని అల్లడుపేట, ప్రియదర్శిని కాలనీ, ఏకలవ్య నగర, ప్రజాశక్తి నగర్, ఓల్డ్ ఆర్ఆర్‌పేట, మహంకాళమ్మ గుడి ఏరియాలోని వేలాది ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. సెంట్రల్ సిటీలోని మధురానగర్, సింగ్‌నగర్, విబి నరసరాజు రోడ్డు, ఇందిరాకాలనీ, సింగ్‌నగర్‌లోని నందమూరి నగర్, బసవతారకనగర్, ముత్యాలంపాడుఅంబేద్కర్ కాలనీ, రెడ్ సర్కిల్ ఏరియా ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలి. బుడమేరు మద్యకట్ట, గుణదల కట్ట సుమారు ఐదు వేల కటుంబాల పరిధిలో బుడమేరు వాగు పరిధిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి, ఈ ప్రాంత వాసులకు పట్టాలివ్వాలని డిమాండ్ వినిపిస్తూనే ఉంది. తూర్పు సిటీ పరిధిలోని కృష్ణలంక 22వ డివిజన్ భ్రమరాంబపురం, రణదివెనగర్, రామలింగేశ్వర్‌నగర్‌పరిధిలోని గాంధీనగర్, పటమటలంక కాలువగట్లు, క్రీస్తురాజపురం, మొగల్రాజపురం కొండ ప్రాంతాల్లో వేలాది గృహాలకు ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. ఈ క్రమంలో పేదలకు రెండు సెంట్లు స్థలం, గృహ నిర్మాణాలకు రూ.5 లక్షల చొప్పున కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతూ సిపిఎం నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు.

సిసి కెమెరాలతో నేరాలు అదుపు

పట్టుబడితే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని, అదే రెండోసారి పట్టుబడితే పీడీ యాక్ట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సిసి కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా సిసి కెమెరాలు అందజేసిన దాతలను మంత్రి అనిత, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, ఎంఎల్ఎ రాజగోపాల్ సన్మానించారు. అనంతరం శక్తి యాప్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా రహితంగా కృష్ణాను మారుద్దాం

నాటుసారా కాసినా తెలుసుకునే విధంగా వినియోగంలోకి తెచ్చామన్నారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 14 గ్రామాల్లో నాటుసారా కాచి అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటివరకు 129 కేసులు బనాయించి 73 మందిని అరెస్టు చేశామన్నారు. అనంతరం నాటుసారా వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేసే ప్రచార వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ చంద్రశేఖర రావు, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ గంగాధర్‌రావు, సహాయ సూపరింటెండెంట్ భార్గవ్, మచిలీపట్నం, ఉయ్యూరు ఆర్డిఓలు స్వాతి, హేలాషరూన్ పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు... తిష్టేసిన సమస్యలు

పడుతోంది. ఈ భారాలకు వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఎం ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా కృష్ణాజిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లు, విద్యుత్ సంస్థ కార్యాలయాలు, ముఖ్యకూడళ్లలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

కృష్ణాజిల్లాలో స్థానిక ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్యర్యంలో ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన ప్రజా చైతన్యయాత్రలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా స్థానికంగా ప్రజలను కలిసి ఆయా ప్రాంతాల్లోని సమస్యలను పార్టీ నేతలు గుర్తిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి వార్డు, గ్రామ సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందిస్తున్నారు. జిల్లా కేంద్రం మచిలీపట్నం నగర పాలక సంస్థలో 6,400 మంది జి ప్లస్ త్రీ గృహాలకు ప్రభుత్వం నిర్దేశించిన మొత్తం డిపాజిట్ చేశారు. 2,300 మందికి మాత్రమే ప్లాట్లు మంజూరు చేశారు. మిగిలిన లబ్ధిదారులకు ఇప్పటి వరకు డిపాజిట్ తిరిగి చెల్లించలేదు. ఈ క్రమంలోనే రుద్రవరం, గో సంఘం వద్ద పునాది దశలోని మిగిలిన ప్లాట్లు నిర్మించి లబ్దిదారులకు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. శారదానగర్, రుద్రవరం, శివగంగ ప్రాంతాల పేదలకు రుద్రవరంలో 884 ప్లాట్లు ఇచ్చారు. పిఎంఎవై అర్బన్ పథకంలో లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేసినా వాటిని వెలిగించడం లేదు. ఈ కాలనీలోని వీధి దీపాల బిల్లు చెల్లించలేమని పంచాయతీ చేతులెత్తేసింది. కార్పొరేషన్ బిల్లు కట్టే బాధ్యత తీసుకోలేదు. దీంతో రాత్రయితే కాలనీలో చీకట్లు అలముకుంటున్నాయి. నవీన్‌మిట్టల్ కాలనీ, ఆదర్శనగర్, రాడార్ కేంద్రం, చిలకలపూడి, వల్లందపాలెం, మాచవరం, సర్కార్‌పేట ప్రాంతాల వారు మేకవానిపాలెం ఏ బ్లాక్‌లో 1800 గృహాలు నిర్మించుకున్నారు. నవీన్‌మిట్టల్ కాలనీ నుంచి మేకవానిపాలెం ఏ బ్లాక్ వరకు విద్యుత్ దీపాలు లేకపోవడం సమస్యగా మారింది. ఆయా ప్రాంతాల్లో రాత్రుళ్ల అసాంఘీక కార్యకలాపాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో పట్టణాల్లో వివిధ దుకాణాల్లో పనులకు వచ్చే మహిళలు రాత్రి వేళల్లో బిక్కుబిక్కుమంటూ ఇళ్లకు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే కాదు... జిల్లా వ్యాప్తంగా జి ప్లస్ త్రీ , జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఆయా ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు ఏర్పాటు చేయాలని, రహదారి, తాగునీటి సమస్యలపై ప్రజా చైతన్య యాత్రల్లో సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. వార్డు, గ్రామ సచివాలయాల్లో, తహశీల్దార్ కార్యాలయాల్లో విజ్ఞప్తులు చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆందోళనలకు సిద్ధమవుతోంది.

నిత్యావసరాల ధరలపై పర్యవేక్షణ కీలకం

ప్రజాశక్తి-విజయవాడ: వినియోగదారుల ప్రయోజనాలకు భరోసా కల్పించేలా కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడకుండా నిఘాతో పాటు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ, మార్కెట్ జోక్యం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయం, ఉద్యాన తదితర శాఖల అధికారులతో పాటు వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవరి, మార్చితో పోల్చితే ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలో కూరగాయల ధరల్లో వ్యత్యాసాలు, విజయవాడ రాజీవ్‌గాంధీ హెూల్‌సేల్ కూరగాయల మార్కెట్, కాళేశ్వరరావు రిటైల్ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా విజయవాడ రైతుబజార్లలో నిర్ణయించిన ధరలు, బియ్యం, కందిపప్పు, పామాయిల్ తదితర నిత్యావసర సరుకుల ధరల్లో మార్పులు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ప్రయోజనాలను దష్టిలో ఉంచుకొని నిత్యావసర వ్యవసాయ, ఇతర వస్తువుల ఉత్పత్తి ధోరణులు, ప్రస్తుత ధరలు, భవిష్యత్తు ధరలపై అంచనాలు తదితరాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించి ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగితే యుద్ధప్రాతిపదికన స్పందించి, వినియోగదారులు ఇబ్బంది పడకుండా మార్కెటింగ్ జోక్యంతో పాటు ఇతర చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతికి ముఖద్వారంగా విజయవాడ శరవేగంగా అభివద్ధి చెందుతోందని, భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని రైతులు, వినియోగదారులు, వ్యాపార వాణిజ్య వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు ప్రణాళికల రూపకల్పన, అమలు లక్ష్యంగా ఏప్రిల్‌లో భాగస్వామ్య పక్షాలతో వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని.. మేధోమథనంలో వచ్చిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, వీరపనేనిగూడెం

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.15/2025 **తేదీ.27-03-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం వీరపనేనిగూడెం పంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ది. 1-4-2025 నుండి 31-3-2027 (2 సం॥ కాలం) వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై సీల్డు టెండర్లు 29-3-2025వ తేదీన శనివారం ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 02-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి తరపున అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు తెరువబడును. కావున సదరు టెండర్లులో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకోవలయును.

వ.నెం	పని వివరము	టెండరు పోస్టులు	ధరావత్తు (ఒక్కొక్కరికి)
1.	ప్రజారోగ్య సిబ్బంది (2025-26, 2026-27సం॥)	6	రూ.5000/-
2.	నీటి సరఫరా (2025-26, 2026-27సం॥)	4	రూ.500/-
3.	వీధి దీపాల నిర్వహణ (2025-26, 2026-27సం॥)	1	రూ.500/-

నోట్: 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం॥ జేజమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, వీరపనేనిగూడెం

సం॥ కలపాల లక్ష్మి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, వీరపనేనిగూడెం

మండల ప్రజా పరిషత్ కార్యాలయము, వత్సవాయి

టెండర్ నోటీసు

ఆర్. సి. నెం. 111/2025, సి-2, **తేదీ: 21.03.2025.**

ఎన్.టి.ఆర్ జిల్లా, వత్సవాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు 2025- 26 వ సంవత్సరము కాలము నకు అనగా ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు కాంట్రాక్ట్ పద్దతి పై షెడ్యూల్ దాఖలా పని చేయుటకు ఆసక్తి గల ఏజెన్సీ నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించటమైనది. ఆసక్తి గల ఏజెన్సీలు ది.29.03.2025 వ తేదీ మధ్యాహ్నం గం.2.00 ల లోపుగా సీల్డ్ టెండర్లు ఈ కార్యాలయము నందు దాఖలు చేయవలెను. రాబడిన సీల్డ్ టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.03.00 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును.

- టెండరుదారు రూ.1000/-(అక్షరాల వెయ్యి రూపాయలు మాత్రం) టెండరు ధరావతుగా ఈ కార్యాలయము నందు చెల్లించి, తగు రశీదు పొంది సదరు రశీదును టెండర్ షెడ్యూల్‌నకు జతపరచి సీల్డ్ టెండర్ దాఖలు చేయవలెను.
- టెండర్ షెడ్యూల్ ది.29.03.2025 వ తేదీ మధ్యాహ్నం గం.2.00 ల వరకు మాత్రమే అందజేయవలెను.
- టెండర్ ధరావతు రశీదు జతపరచని టెండర్లు పరిగణలోనికి తీసుకొనబడవు.
- ఏవిధమైన కారణము చూపకనే టెండర్ తేదీ వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు ఈ దిగువ సంతకము దారు అధికారము కల్గి యున్నారు.
- ఇతర షరతులు ఈ కార్యాలయ పని వేళల యందు కార్యాలయము నందు పొందవచ్చును.

షెడ్యూల్

వ. నెం.	పని వివరము	కావలసిన వ్యక్తుల సంఖ్య
1	కార్యాలయము నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ సేవలు	1
2	కార్యాలయము నందు ఆఫీసు సబార్డినేట్ సేవలు	1
3	కార్యాలయము నందు స్వీపర్ సేవలు	1

సం॥ కొలుసు రమాదేవి
ఎంపిపి,
మండల ప్రజా పరిషత్, వత్సవాయి, ఎన్‌టిఆర్‌జిల్లా.

సం./- ఎన్. రాంబాబు
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, వత్సవాయి.

గ్రామ పంచాయతీ కార్యాలయం, తోట్లవల్లూరు

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం. /2025 **తేదీ.24-03-2025**

కృష్ణాజిల్లా,తోట్లవల్లూరుమండలం, తోట్లవల్లూరు గ్రామపంచాయతీ ఏరియాలో ప్రజారోగ్యపారిశుధ్యపు పనులు చేయుటకు, రక్షితమంచినీటి సరఫరా పథకం నిర్వహణ పైపులైన్లు రిపేర్లు చేయుటకు మరియు వీధి లైట్లు రిపేర్లు చేసి వేయుటకు ది:01-04-2025 నుండి ది:31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు కాంట్రాక్టు లేబరు పద్దతిన పని చేయుటకు తోట్లవల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద ది:29-03 2025వ తేది శనివారం ఉదయం10:30గంటల నుండి మధ్యాహ్నం2:00 గంటల వరకు టెండర్లు స్వీకరించుటకు టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు తోట్లవల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3:00గంటలకు అప్పటికి హాజరు అయిన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును టెండరు దాఖలు చేయువారుముందుగా గ్రామపంచాయతీకి టెండరు డిపాజిట్ చెల్లించి రశీదు పొందిసదరు రశీదు టెండరుకు జతచేసి టెండర్లు దాఖలు చేయవలయును టెండరు తేదిన ఏదైనా ప్రభుత్వ శెలవు దినము ప్రకటించిన యెడల మరుసటి రోజున అదే సమయము నందు టెండర్లు దాఖలు చేయవలయును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయము పని చేయు దినములలో తెలుసుకొనగలరు.

షెడ్యూలు

వ.నెం	పనివివరము	మనుషుల వివరము	పనివారల సంఖ్య	కాలము	టెండరుధరావత్తు
1.	ప్రజారోగ్యపారిశుధ్యపు నిర్వహణ ట్రాక్టర్ మరియు వ్యాన్ డ్రైవర్‌గా పనిచేయుటకు	మగవారు	2 ఇద్దరు	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
2	ప్రజారోగ్యపారిశుధ్యపు నిర్వహణ నిమిత్తం రోడ్లు ఊడ్చుటకు మరియు ట్రాక్టర్లపై పనిచేయు టకు స్వీపర్లుగా పనిచేయుట	మగవారు/ ఆడవారు	13 మంది	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
3	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణ నిమిత్తం ఆపరేటర్‌గా పనిచేయుటకు	మగవారు	1 ఒకరు	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
4	వీదిధీపములు రిపేర్లుచేసి వేయుటకు (ఎలక్ట్రిషియన్స్) సరఫరాచేయుట	మగవారు	1 ఒకరు	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
		మొత్తము	17		

గమనిక : (1)గ్రామపంచాయతీ నిధుల నిల్వను బట్టిపేమెంట్ చేయబడును.
(2) గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
(3) టెండరు షెడ్యూలు గ్రామపంచాయతీ కార్యాలయమునందు ఇవ్వబడును.
(4) గ్రామపంచాయితీ వారి సూచనలు మేరకు పనులు చేయవలయును.
(5) టెండరుదారు పనులు చేసిన రోజులకు మాత్రమే వేతనము చెల్లించబడును

//సం// పెనుమత్స రాధిక
సర్పంచ్
గ్రామపంచాయతీ, తోట్లవల్లూరు

//సం// శ్రీయం. రవికుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, తోట్లవల్లూరు

తెలుగు ఉగాది

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం తెలుగు ఉగాది క్యాలెండర్ ను మండల అభివృద్ధి అధికారిణి తుంగం స్వర్ణలత ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారు చేసినట్లు తెలిపారు. ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిశు అభివద్ధి అధికారిణి పి.వెంకట లక్ష్మీ, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి డి .రాంబాబు , గ్రంథాలయ అభివద్ధి కమిటీ సభ్యులు చిమట రామారావు పాల్గొన్నారు.

సిఎం పర్యటన

ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఈ నెల 30వ తేదీ ఉగాదికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మండలంలోని ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ కు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, డియస్పీ చలసాని శ్రీనివాస్, ఉంగు టూరు తహశీల్దార్ జె విలమలాకరి, హనుమాన్ జంక్షన్ సిఐ సత్యన్నారాయణ, ఆత్కూరు ఎస్ఐ సురేష్ చావా తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు.

క్షతగాత్రులకు పరామర్శ

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి ఎస్సీ కాలనీలో ఇళ్ల దగ్గర గొడవ నేపథ్యంలో ఈ దాడిలో గుంటూరు శ్రీనివాసరావు, కుమారులు తీవ్ర గాయాల పాలయ్యారు. గురువారం అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను మోపిదేవి మండలం టిడిపి అధ్యక్షులు నడకుదటి జనార్ధన్‌రావు మాజీ సి డి సి చైర్మన్ రావి నాగేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి పరామర్శించారు.

మహిళలు, చిన్నారులను వేధిస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మహిళలు, చిన్నారుల రక్షణకు భంగం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు హెచ్చరించారు. మహిళల, చిన్నారుల రక్షణ చట్టాలపై గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల స్పందన సమావేశ హాలులో కృష్ణా జిల్లా పోలీసు వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల వినియోగం పెరుగుతున్న కొద్దీ అంతే వేగంగా సైబర్ నేరాల వలల్లో చిక్కుకుంటున్నారని సామాజిక మాధ్యమాల వినియోగం పట్ల జాగ్రత్త వహిస్తూ వ్యక్తిగత వివరాలను వాటిలో నిక్షిప్త పరచకుండా, జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ వచ్చిన వాటికి స్పందించకుండా ఉండటమే మేలని,బ్యాంకు లావాదేవీలు ఇతరత్రా గోప్య సమాచారాన్ని మన వద్దే పదిలపరుచుకోవాలి గాని ఎవరికి తెలియచేయవద్దని తెలిపారు. మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి సి.హెచ్. రాజు, స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు జడ్జ్ ఎస్ .మేరీ పాల్గొన్నారు.

సన్న రకాల వరి పంట

సాగు పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో అధికంగా వినియోగించే సన్న రకాల వరి పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, మిల్లర్లు, రైతులతో కార్యశాల నిర్వహించి రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో పండించవలసిన వరి పంటలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 1,51718 హెక్టార్లలో, రబీ సీజన్లో 5 వేల హెక్టార్లలో వరి పంట వేస్తున్నారన్నారు. అందులో బిపిటి 5204, ఎంటియు 1224, ఎంసీఎం 125, ఎం టి యు 1061, ఎం టి యు 1121 రకాలు ఉన్నాయన్నారు. వాటిలో బిపిటి 5204 , ఎంటియూ 1224, ఎంసీఎం 125 సన్న రకాల వరి పంటలు గత ఖరీఫ్ సీజన్లో 30 శాతం సాగు చేశారన్నారు. ఈ మూడు రకాల వరి పంటలను మరింత ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేందుకు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యశాలలో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, ఏడి మణిధర్, పౌరసరఫరాల సంస్థ డిఎం సజన, రైతులు, మిల్లర్లు పాల్గొన్నారు.

మహాప్రస్థానం వాహనం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పట్టణంలో మృతి చెందిన వారిని శ్మశాన వాటికకు తరలించేందుకు అవనిగడ్డలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ సమస్త మహాప్రస్థానం రథాన్ని గురువారం అందుబాటులోకి తెచ్చారు. అవనిగడ్డ కోర్టు సెంటర్‌లోని చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ కార్యాలయం వద్ద ఈ మహాప్రస్థానం రథం అందుబాటులో ఉంటుందని కావలసినవారు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చునని సమస్త సభ్యులు తెలిపారు. సేవా సంస్థ కార్యదర్శి దీవి లీలా కష్ణ, జాయింట్ సెక్రెటరీ ఏ గోపాలకష్ణ, సభ్యులు కమ్మిలి ప్రసాదు, బండే శ్రీనివాస్ పాల్గొన్నారు.

వార్డు మెంబరు మృతి

ప్రజాశక్తిలి-గన్నవరం : గన్నవరం పంచాయితీలోని 11వ వార్డు నెంబర్ పాతపాటి ప్రదీప్ కుమార్(42) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య పిల్లలు ఉన్నారు. వార్డు నెంబర్ మృతి పట్ల పాలకవర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది.

సైబర్ నేరాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాసు

ప్రజాశక్తి- నందివాడ : మండలం లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్, ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు పాటించాలని, డ్రగ్స్, గంజాయి మత్తుపదార్థాలు వంటి వాటికి బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈగల్ టీం, డయల్ 112, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, పి ఓ సి ఎస్ ఓ చట్టాలు, సైబర్ నేరాలు వంటి పలు వాటి పై అవగాహన కల్పించారు.

నేడు గుడివాడలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - గుడివాడ : నైపుణ్యాల అభివద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈనెల 28వ తేదీ గుడివాడ లోని కెబిఆర్ గవర్న మెంట్ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి అధికారి/ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, ఎపిఎస్ఎస్‌డిసి సంస్థ జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డా॥పి. నరేష్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఐటిఐ(ఫిట్టర్), ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని అన్నారు. జాబ్ మేళాకు రెజ్యూమ్‌లతో లేదా బయోడేటా ఫోరమ్‌లతో పాటు ఆధార్, పాన్ జిరాక్స్ కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 96666 54 641, 98488 19682 ను సంప్రదించాలన్నారు.

హృద్రోగ సమస్యలపై

కొడాలి నానికి చికిత్స

ప్రజాశక్తి - గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నాని గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు ఆయన అనుచరుడు వైసిపి నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడాలి నానికి హృద్రోగ సమస్య ఉన్నాయని వైద్యులు నిర్ధారించారన్నారు. కొన్నిరోజులుగా వైద్య పరీక్షలు చేయించుకున్న ఆయనకి గుండె సంబంధిత సమస్యలున్నట్లు, మూడు వాల్స్ బ్లాక్ అయినట్లు వైద్యులు గుర్తించారని, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయన చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపినట్లు చెప్పారు.

నగర పంచాయతీ కార్యాలయము. తిరువూరు

ఆర్.ఓ.సి నెం. 169/2022/ఏ1 తేది. 27-03-2025.

బహిరంగ వేలం నోటీసు

తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 2025-26 సంవత్సరమునకు కూరగాయల మార్కెట్టు షాపులకు సంబంధించి 27-03-2025 బహిరంగ వేల నిర్వహించగా ఎవరు పాల్గొనకపోవుటవలన వేలం పాటను వాయిదా వేయడమైనది. కావున సదరు వేలం పాట తిరిగి ది.29-03-2025న సాయంత్రం గం 4.00లకు నగర పంచాయతీ కార్యాలయము ఆవరణలో ఈ దిగువ తెలిపిన షాపులకు బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నెం	గుత్త వివరము	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ	వేలము కాలములో ముందుగా చెల్లించవలసిన ధరావతు రూ.	వేలం కాలములో ముందుగా ఉప్పు ఛార్జీలు నిమిత్తము చెల్లించవలెను.	గుత్తకాల పరిమితి
1.	సర్దార్ పేటబావయ్య కూరగాయల మార్కెట్ షాపులు (ఒకొక్కషాపుకు) (1,4,5,6,11,12,13,14, 16,17,18,19,22,23, 24,25,26,27,28,29, 30,31,32,33,34, 35 & 36)	1,00,000.00	వేలం పాట పై 4 నెలలఅద్దెన్ను	1000.00	ది 01-04-2025నుండి ది 31-03-2026వరకు
2.	సుంకరవీరభద్రరావు షాపింగ్ కాంప్లెక్స్ షాపు. నెం. 06,07	1,00,000/-	10,000/-		ది 01-04-2025 నుండి ది 31-03-2028వరకు

గమనిక:- వేలం పాటలో పాల్గొనదలచినవారు ముందస్తుగా రూ 100/- స్టాంపు పేపరును సమర్పించి వేలం పాటలో పాల్గొనవలెను.
వేలంపాటకు ముందుగా నిర్దేశిత సాల్వెన్సీ. ఇ.సి. బ్యాంకు అకౌంటు
నకలు సంబంధిత గుమస్తాకు అందజేయవలెను.

సం॥ కమీషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం, దేవరపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి నెం. /2025 తేదీ.02-03-2025

కృష్ణాజిల్లా,తోట్లవల్లూరుమండలం,దేవరపల్లి గ్రామపంచాయతీ ఏరియాలో ప్రజారోగ్యపారిశుధ్య పనులు చేయుటకు, రక్షితమంచినీటి సరఫరా పథకం నిర్వహణ పైపులైన్లు రిపేర్లు చేయుటకు మరియు వీధి లైట్లు రిపేర్లు చేసి వేయుటకు ది:01-04-2025 నుండి ది:31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిన పని చేయుటకు దేవరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయమువద్దది:29-03 2025వ తేది శనివారం ఉదయం10:30గంటల నుండి మధ్యాహ్నం2:00 గంటల వరకు టెండర్లు స్వీకరించుటకు టెండర్లుకోరడమైనది. సదరు టెండర్లు దేవరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3:00గంటలకు అప్పటికి హాజరు అయిన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును టెండరు దాఖలు చేయువారుముందుగా గ్రామపంచాయతీకి టెండరు డిపాజిట్ చెల్లించి రశీదు పొందినసదరు రశీదు టెండరుకు జతచేసి టెండర్లు దాఖలు చేయవలయును టెండరు తేదిన ఏదైనా ప్రభుత్వ సెలవు దినము ప్రకటించిన యెడల మరుసటి రోజున అదే సమయము నందు టెండర్లు దాఖలు చేయవలయును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయము పని చేయు దినములలో తెలుసుకొనగలరు.

షెడ్యూలు

వ.నెం	పనివివరము	మనుషుల వివరము	పనివారల సంఖ్య	కాలము	టెండరుధరావత్తు
1.	ప్రజారోగ్యపారిశుధ్యపుపనుల నిర్వహణనిమిత్తంరోడ్లుఊడ్చుటకు మరియు, రీక్షలపై పనిచేయుటకు స్వీపర్లుగాపనిచేయుట	మగవారు/ ఆడవారు	6మంది	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
2	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణ నిమిత్తం ఆపరేటర్‌గా పనిచేయుటకు	మగవారు	1 ఒకరు	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
3	రక్షితమంచినీటిసరఫరా పథకపు మోటార్ స్విచ్ ఆన్ ఆఫ్ ఆపరేట్ చేయుటకు	మగవారు/ ఆడవారు	2 ఇద్దరు	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
4	వీధిదీపములు రిపేర్లుచేసి వేయుటకు (ఎలక్ట్రిషియన్స్) సరఫరాచేయుట	మగవారు	1 ఒకరు	ది:01/04/2025నుండి ది:31/03/2026వరకు	మనిషి 1 కి టెండర్ ధరావత్తు రూ:200/-చొప్పున చెల్లించవలెను
	మొత్తము		10		

గమనిక : (1)గ్రామపంచాయతీనిధులనిల్వనుబట్టిపేమెంట్చేయబడును
(2)గతములోపనిచేసినవారికిప్రాధాన్యతఇవ్వబడును.
(3)టెండరుషెడ్యూలుగ్రామపంచాయతీకార్యాలయమునందుఇవ్వబడును.
(4)గ్రామపంచాయతీవారిసూచనలమేరకుపనులుచేయవలయును.
(5)టెండరుదారుపనులుచేసినరోజులకుమాత్రమేవేతనముచెల్లించబడును

//సం// శ్రీ యం. వెంకటేశ్వర రావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, దేవరపల్లి

//సం// శ్రీయం. రవికుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, దేవరపల్లి

గ్రామ పంచాయితీ కార్యాలయం- రేమాలవారిపాలెం

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2025 తేదీ: 28-03-2025

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, రేమాలవారిపాలెం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 30-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వాహణ -1	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ. 1000/-
2.	కార్యాలయ పనుల నిర్వాహణ -1	-డిటో-	లేదా హామీపత్రం
3.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ -1	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయితీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ కొల్లు మల్లేశ్వరి,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, రేమాలవారిపాలెం

టిడిపి నేత రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోకుంటే రాజీనామా

ఎంఎల్ఎ కొలికపూడి

ప్రజాశక్తి - తిరువూరు : గిరిజన మహిళతో అసభ్యకరంగా మాట్లాడిన టీడీపీ నాయకుడు అలవాల రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే తాను 48 గంటల్లో రాజీ నామా చేస్తానని సొంత పార్టీ ఎమ్మెల్యే కొలి కపూడి శ్రీనివాసరావు టిడిపి అధిష్టానాన్ని హెచ్చరించారు. ఏ.కొండూరు మండల టిడిపి సీనియర్ నాయకుడు, ఎఎంసి మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి గిరిజన మహిళతో అసభ్యకరంగా మాట్లాడుతున్న ఆడియో సోషల్ మీడియాలో 10 రోజుల క్రితం హల్‌చల్ చేసింది. దీంతో ఆ మండలంలోని కొంతమంది గిరిజన మహిళలు తిరువూరులోని ఎమ్మెల్యే కార్యాలయం ముందు గురువారం రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రమేష్ రెడ్డి వ్యవహార శైలిపై పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘురాంకు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు, నియోజకవర్గ సమన్వ యకర్త చింతాబత్తిన చిట్టిబాబుకు, ఎంపీ కేశినేని చిన్నికి వివరించి అతనిపై చర్యలు తీసుకోవాలని తాను చెప్పి 10 పది రోజులు అవుతుందన్నారు. కానీ నేటి వరకు ఎటువంటి చర్యలు టిడిపి అధిష్టా నం ఎందుకు తీసుకోలేదని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. లోన్ కోసం ఒక అమ్మాయి ఫోన్ చేస్తే సమాజం సిగ్గుపడేలా అసభ్యకరంగా మాట్లాడిన రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. మూడు, నాలుగుసార్లు నేను తప్పుచేశానని ఆరోపణలు చేశారని, దేనిలోనైనా సాక్ష్యం ఉందా అని ఎమ్మెల్యే అన్నారు. మరి రమేష్ రెడ్డి గిరిజన మహిళలతో సభ్యకరంగా మాట్లాడిన సాక్ష్యం ఉంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించిన రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెం డ్ చేయకపోతే తాను 48 గంటల తర్వాత రాజీనామా చేస్తానని అధిష్టా నానికి అల్టిమేట్ ఇచ్చారు. ఏతప్పుచేయని రమే ష్ రెడ్డి తప్పించుకొని ఎందుకు తిరుగుతున్నా డని, ధర్నాకు వస్తున్న గిరిజన మహిళలను వెళ్లనీయకుండా వైసిపి నాయకులతో ఎందుకు ఫోన్ చేయించా డని ఎమ్మెల్యే ప్రశ్నించారు. విజ యవాడలో ఎంపీ చిన్ని కార్యాలయానికి రోజు ఎందుకు వెళ్తున్నాడో రమేష్ రెడ్డి సమాధానం చెప్పాల న్నారు.

ఎంఎల్ఎ వ్యాఖ్యలు తగవు :

ఆర్గానిక్ ప్రోడక్టు రాష్ట్ర చైర్మన్ శావల దేవదత్తు

ఎవరైనా నాయకుడు తప్పు చేస్తే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, మందలించి తదుపరి అటువంటి తప్పులకు పాల్పడకుండా చూసుకోవాలి తప్ప బహిరంగంగా రోడ్డెక్కి నాయకత్వానికి హెచ్చరిక జారీచేయడం ఎమ్మెల్యేకు తగనిది కాదని ఆర్గానిక్ ప్రొడక్టు రాష్ట్ర చైర్మన్ శావల దేవదత్తు అన్నారు. తిరువూరు అమరావతి ఆసుపత్రిలో దత్తు గురు వారం విలేకర్ల సమావేశం నిర్వహించి టిడిపి నాయకుడు అలవాల రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లో రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీ వాసరావు అధిష్టానానికి హెచ్చరికలు చేయటాన్ని ఖండించారు.

30 ఏళ్లుగా పార్టీలో చేసినందుకు సస్పెండ్ చేస్తారా : అలవాల

ప్రజాశక్తి - ఎ.కొండూరు : 30 సంవత్సరాలుగా టిడిపిలో క్రమశిక్షణతో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన తనను ఏం తప్పు చేశానని పార్టీలో నుండి సస్పెండ్ చేయాలని అంటున్నారని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం రాత్రి రేపూడి తండాలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తనపై అనేక ఆరోపణలు చేశారని ఆ ఆరోపణల్లో ఏ ఒక్కటి వాస్తవం లేదని అన్నారు. వారి గెలుపు కోసం ఎంతగానో కష్టి చేసి తన స్నేహితులతో కలిసి రూ.50 లక్షలు ఆర్థిక సహాయం వారికి చేసిన మాట వాస్తవం కాదా మీరు ఎన్నికలలో గెలిచిన తర్వాత తనను రూ.2 కోట్లు అడగ్గా తన ఆర్థిక పరిస్థితులు బాగా లేవని చెప్పడంతో వీరంతా తనపై కక్షగట్టి తనన్ను అనేక విధాలుగా వేధింపులకు గురి చేస్తూ తన ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తనపై నిందలు వేయడానికి ఏ కొండూరు మండలంలోని మాధవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పాల్తియా తండాకు చెందిన గిరిజన మహిళలను రుణాలు ఇప్పిస్తామని తిరువూరు ఎమ్మెల్యే కార్యాలయానికి పిలిపించుకొని రోజువారి కూలి రూ.300 ఇస్తామని చెప్పి వారు తనపై ఆరోపణలు చేసినట్లు సష్టించారని కానీ ఆ మహిళలే గురువారం రాత్రి తన వద్దకు వచ్చి వారు తమన మీద ఎటువంటి ఆరోపణలు చేయలేదని తమను రుణాలు ఇప్పిస్తామని చెప్పి అక్కడికి తీసుకు వెళ్లారని చెప్పారన్నారు. ఈ విషయాన్ని ఎంపి కేశినేని శివనాథ్ చిన్నికి తెలిపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరకుంట మాజీ సర్పంచ్ చందు నాయక్, రేపూడి తండా మాజీ ఎంపిటిసి బి జాన్, ఎ.కొండూరు మండలం టిడిపి ఉపాధ్యక్షుడు భరోతు పీక్ల నాయక్ బాబీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా సుందరయ్య ఎన్నిక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఎపిటి ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఫ్యాప్టో జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా సయ్యద్ ముస్తాక్ వ్యవహరించారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా అలవాల సుందరయ్య (యుటిఎఫ్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీ జనరల్‌గా డాక్టర్ ఇంటి రాజును (బిటిఎ) ఎన్నుకున్నారు.కో చైర్మన్‌లుగా జీ.రామారావు, (డిటిఎఫ్) ఆర్.రాంబాబు నాయక్ (ప్రధానోపాధ్యాయుల సంఘం ఎన్నికయ్యారు. డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా సయ్యద్ ఖాసీం (ఎపిటిఎఫ్ 257) వి.భిక్షమయ్య (ఎస్‌టియు), సదారతుల్లా (ఎపిపిటిఎ) రవీంద్ర ప్రసాద్ (ఎపిటిఎఫ్ 1938)లను ఎన్నుకున్నారు.

ఢిల్లీ వెళ్లొచ్చిన యూనియన్ డ్రైవర్లకు స్వాగతం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఇంద్రసేన రథసారథి జిల్లా డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ పరిటాల డ్రైవర్ల సమస్యల మేరకు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌లో 22, 23 తేదీల్లో ఆల్ ఇండియా డ్రైవర్స్ యూనియన్‌లు ధర్నాలు చేశారు. ఆ ధర్నాల్లో పాల్గొని తిరిగి వచ్చిన యూనియన్ డ్రైవర్లకు గురువారం మండలంలో స్వాగతం పలికారు. డ్రైవర్ అయోగ్, డ్రైవర్ వెల్ఫేర్ బోర్డు, రాష్ట్రీయ డ్రైవర్ దివాస్ కావాలి అని ఆల్ ఇండియా యూనియన్‌లు నిరసనలు తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్ సమస్యలు డిమాండ్ నోటీసులు న్యూఢిల్లీ గాంధీ భవన్ యూనియన్ సభ అధ్యక్షులకు అందించామని తెలిపారు. యూనియన్ అధ్యక్షులు షేక్ ఖాజా,, వైస్ ప్రెసిడెంట్ వేముల రామారావు,,

జాయింట్ సెక్రెటరీ డి.సురేష్ కమిటీ నెంబర్లు కోనేటి కాశయ్య, షేక్ అలీ మొలగా, షేక్ సైదా, పెనగమెల్లి మేషక్, మొగులూరి సుధాకర్, అన్వార్ భాష, డ్రైవర్లున్నారు.

సక్కుబాయికి నివాళి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాతృమూర్తి శ్రీరాం సక్కుబాయి సంవత్సరీకం సందర్భంగా గురువారం వారి గృహంలో ఏర్పాటుచేసిన చిత్రపటానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళు లర్పించారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి కంచికచర్ల : రంజాన్ పండుగ సందర్భంగా కంచికచర్ల మండలం గొట్టుముక్కలలో ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్ ఆయన సోదరుడు గోగినేని శ్రీనివాసరావు గ్రామంలో ఉన్న 90 కుటుంబాల ముస్లింలకు 11 రకాల వస్తువులను రంజాన్ తోఫాగా అందజేశారు. రంజాన్ తోఫా వస్తువులను కంచికచర్ల మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు ముస్లింలకు పంపిణీ చేశారు. ఈ గ్రామంలో ఉన్న అన్ని కుటుంబాలకు ఈ రంజాన్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజ్ కుమార్, కంచికచర్ల టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు, గుత్తారత్నం, గొట్టుముక్కల గ్రామ టిడిపి నేతలు చాగంటి సీతారామయ్య, గుదేరంగారావు, గోగినేని రామారావు, చాగంటి రామారావు, గుదే వెంకటేశ్వరరావు, ఐటిడిపి నాయకుడు నెట్టెం ప్రభాకర్, గొర్రెపాటి ప్రభాకర్ పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో జెఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పెండ్యాల గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్ తదితర పట్టణాల్లో స్థిరపడ్డారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, విపత్కర పరిస్థితులలో ఆదుకోవడం, పండుగ సందర్భాల్లో ప్రజలకు తోఫాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు జే యం ఫౌండేషన్ నిర్వహి స్తోంది. తాజాగా గురువారం జే ఎం ఫౌండేషన్, స్థానిక మత పెద్దల ద్వారా 350 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. రానున్న కాలం లో తమ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయ నున్నట్లు జె యం ఫౌండేషన్, జెయం యూత్ నాయకులు తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - వత్సవాయి : ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డ్వామా పీడీ ఎ.రాము హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం ఇక తనిఖీ బహిరంగ ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలో 2023 – 2024లో 15 కోట్లతో 1800 పనులపై ప్రజా వేదికలో చర్చించారు. ఈ సందర్భంగా పనుల్లో అవకతవకలు సిబ్బంది రికార్డుల నిర్వహణ లోపం సామాజిక తనిఖీ ద్వారా వెలుగులోకి వచ్చాయి. ఉపాధి హామీ పనుల్లో జరిగిన అక్రమాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు సమావేదికలో చదివి వినిపించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్లు సక్రమంగా వేయకపోవడం ఒకే ఇంటిలో రెండు జాబ్ కార్డులు ఇవ్వడం సంతకాలు వేలిముద్రలు లేకుండానే నగదు ఇచ్చారని సామాజిక బృందం గుర్తించింది. అనిగండ్లపాడులో పనిచేయని కూలీలకు పనిచేసినట్లు హాజరు వేసి వేతనాలు ఇచ్చినట్లు గుర్తించారు. పంట కాలువల్లో కొలతలు భారీగా తేడా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీడీ రాము మాట్లాడుతూ అనిగండ్లపాడు ఫీల్డ్ అసిస్టెంట్ రమణను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారి నుంచి ఆ మేరకు నగదును రికవరీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి బాలాజీ ఎంపిడిఓ జి.శ్రీను ఎంపిపి మార్పుడి గాంధీ ఏపిఓ తిరపతయ్య సచివాలయ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టుమాస్టర్ మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రమాదవశాత్తు బావిలో పడి దొరగుడిపాడు బ్రాంచ్ పోస్టుమాస్టర్ మృతి చెందిన సంఘటన పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ద్వైదక్రాంతి చందు (27) నందిగామ మండలం దొర గుడిపాడు గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా (బిబిఎం) పనిచేస్తున్నాడు. కర గుడిపాడు నుంచి వచ్చాక స్నానం చేసేందుకు వెళ్లిన అతను ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయాడు. తల్లిదండ్రులు గమనించి బయటికి తీసేసరికి మృతి చెందాడు. క్రాంతి చందు తండ్రి పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్తు హైస్కూల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మృతుడు అవివాహితుడు.

జగన్‌ను కలిసిన వేల్పుల కుటుంబం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తల్లి చిన్న తిరణాల సందర్భంగా జరిగిన గొడవల్లో అమాయకులపై దళిత వర్గాలపై అక్రమ కేసులు కట్టారని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి వ్యవస్థాపకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వైసిపి అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచి వేల్పుల పద్మావతి తెలిపారు. తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసినట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ తెల్లవారుజామున తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామంలో వైసిపి, టిడిపి వర్గాల మధ్య జరిగిన ఘర్షణను వివరించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరిపిస్తామని జగన్ హామీ ఇచ్చారని తెలిపారు.

గొడవ నేపథ్యంలో వీధిరోడ్డు మూసివేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ వీధిలో కొంత కాలం నుండి కొనసాగుతున్న వివాదం శృతి మించి స్థానికులకు అవస్థలు తెచ్చిపెట్టింది. ఇరువురిలో ఒకరు డ్రైనేజి ఆక్రమించి గోడ నిర్మించారని ఆరోపిస్తూ గురువారం వీధి రోడ్డు మీద అడ్డంగా సిమెంట్ రాళ్ళు పేర్చి మూసివేశారు. దీంతో స్థానికులు రాకపోకలు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సర్ది చెప్పటానికి చేసిన ప్రయత్నం విఫలమవడంతో వెనుదిరిగారు. ఉన్నత అధికారులు కలుగ చేసుకొని సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సైబర్ నేరగాళ్లకు రిమాండ్

ప్రజాశక్తి - గంపలగూడెం : లోన్ ఇప్పిస్తామని ఫోన్ ద్వారా కాంటాక్ట్ అయి మోసం చేసిన కేసులో నలుగురికి రిమాండ్ విధించినట్లు గంపలగూడెం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఆర్లపాడుకు చెందిన కుసుమరాజు సుజాత భర్త లక్ష్మయ్యకు విశాఖపట్నంకు చెందిన నలుగురు సైబర్ నేరగాళ్లు ఫోన్లో మాట్లాడుతూ, రెండు కోట్ల వరకు లోన్ ఇప్పిస్తామని నమ్మ బలికారు. డాక్యుమెంట్స్, లోన్ ప్రాసెస్ ఫీజు అంటూ పలు దాపాలుగా దాదాపు 60 లక్షలు ఆన్లైన్ ద్వారా గుంజినట్లు గంపలగూడెం పోలీస్ స్టేషన్‌లో ఈనెల 25న బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కేసు నమోదు చేసి విశాఖపట్నంకు చెందిన సుజిత్ కుమార్ షా, చందన కుమార్ షా, అమిత్ కుమార్ షా, అజిత్ కుమార్‌షాలను కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు వివరించారు.

ప్రశాంతంగా ఉపసర్పంచ్ ఎన్నికలు

కృష్ణాజిల్లాలో 17 ఉపసర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జై అరుణ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరిగాయని తెలిపారు.

పెద్ద ఆవుటపల్లి ఉపసర్పంచ్‌గా ఉషారాణి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలోని పెద్ద ఆవుటపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా 8వ వార్డు సభ్యురాలైన మరీదు ఉషారాణి ఎన్నికయ్యారు. ఈ మేరకు అధికారులు నియామకపత్రం అందించారు. ఉంగుటూరు ఇఓపిఆర్‌డి ఎన్ ప్రకాష్ నాథ్, గ్రామ పంచాయతీ ఇఓ జె యోహాను పాల్గొన్నారు.

అల్లాపురం ఉప సర్పంచ్‌గా గుండాల అచ్చియ్య

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం అల్లాపురం పంచాయతీ ఉప సర్పంచిగా మూడో వార్డ్ నెంబర్ గుండాల అచ్చయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచి వెంకన్నబాబు, వార్డు నెంబర్లు అవుటుపల్లి శివప్రసాద్ ఇతరులు ఉపసర్పంచ్ అభినందించారు. పంచాయతీ కార్యదర్శి ఉమా మహేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం ఉప సర్పంచ్ గా శీలం శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా శీలం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె. వెంకటేశ్వరరావు తెలిపారు. శ్రీకాకుళం పంచాయతీ కార్యాలయంలో శనివారం ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో 2వ వార్డు సభ్యులు తమ్మన పవన్ కుమార్ 7వ వార్డు సభ్యులు శీలం శ్రీనివాసరావును ప్రతిపాదించగా 3వ వార్డు సభ్యులు పామర్తి రాంబాబు బలపర్చగా మిగిలిన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 12వార్డు సభ్యులకు గాను 10 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. దీంతో ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు శీలం శ్రీనివాసరావును ఉప సర్పంచ్ గా ప్రకటించి సర్టిఫికెట్ అందించారు.

భోగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ గా కొక్కిలిగడ్డ రవి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం భోగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా కొక్కిలిగడ్డ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈవోపి ఆర్ ఆర్ డి ఏ బాల కృష్ణ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సర్పంచ్ గరికిపాటి శ్రీరాములు, పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.

ఆకులమాన్నాడు ఉపసర్పంచ్ గా బాకీ హరీష్

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలం ఆకుల మన్నాడు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికను ప్రత్యేక అధికారి రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ గా బాకీ హరీష్ (నాని)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాకీ హరీశ్ పలువురు నాయకులు అభినందించారు.

నాగాయతిప్ప ఉప సర్పంచ్‌గా వెంకటరమణ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలోని నాగాయతిప్ప గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవి గురువారం జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కింది. గురువారం ఎన్నికల అధికారి కమ్మిలి బాలా త్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఉప సర్పంచ్ ఎన్నికకు ఏడుగురు వార్డు సభ్యులు హాజరు కాగా మూడవ వార్డు సభ్యురాలు పెనుమత్స లక్ష్మీ వెంకటరమణను ఎనిమిదవ వార్డు సభ్యురాలు తాతా గౌరమ్మ బలపరిచారు. మిగిలిన సభ్యులందరూ వెంకటరమణ కు మద్దతు తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన లక్ష్మీ వెంకటరమణకు ఎన్నికల అధికారి సుందరి, సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి)లు నియామక పత్రాన్ని అందజేశారు.

కేసరపల్లి ఉప సర్పంచ్‌గా శ్రీధర్‌బాబు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలో మేజర్ పంచాయితీల్లో ఒకటైన కేసరపల్లి గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్‌గా ఒకటవ వార్డు నెంబర్ జాస్తి శ్రీధర్ బాబు ఎన్నికయ్యారు. ఈ పంచాయతీలో ఇంతకుముందు ఉప సర్పంచ్ గా గడ్డం అంకమ్మ పనిచేసింది. ఆమె రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప సర్పంచ్ ఎన్నికకు ప్రత్యర్థి వర్గం కూడా సన్నద్ధమవుతున్న సమాచారం అందుకున్న మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు ముఖ్య నేతలతో అంతర్గత సమావేశాలు నిర్వహించి టిడిపి అభ్యర్థి అయిన జాస్తి శ్రీధర్‌బాబుకు మద్దతు కూడగట్టడంలో సఫలీకతమయ్యారు. పంచాయతీ కార్యాలయంలో ఈ ఓ పి ఆర్ డి భవాని ఎన్నికల అధికారిక వ్యవహరించిన ఈ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఒకటోవా వార్డు సభ్యులు శ్రీధర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. పంచాయతీ పరిధిలో మొత్తం 16 వార్డులు ఉండగా 15మంది వార్డు సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు.

శేరికల్వపూడి ఉపసర్పంచ్‌గా వెంకటేశ్వరమ్మ

ప్రజాశక్తి, గుడ్లవల్లేరు : మండలంలోని శేరికల్వపూడి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా తెలుగుదేశం పార్టీ కి చెందిన గోగులమూడి వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. తెలుగుదేశం పార్టీ కి నలుగురు సభ్యులు ఉండగా వైసీపీ కి నలుగురు సభ్యులు ఉన్నారు.. ఒప్పందం లో భాగంగా వైసీపీ కి చెందిన మరొకరికి ఉపసర్పంచ్‌గా అవకాశం కల్పించడానికి వైసీపీకి చెందిన ఉపసర్పంచ్‌ని రాజీనామా చేయించారు.. వైసీపీకి దక్కాల్సిన ఉపసర్పంచ్ పదవి వైసీపీకి చెందిన నలుగురు సభ్యులు టీడీపీ సభ్యురాలుకి మద్దత్తు ఇవ్వడంతో ఉపసర్పంచ్ పదవి టీడీపీ కైవసం చేసుకొంది.

జిల్లాలో 17 ఉప సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతం

జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జై అరుణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : కష్ణా జిల్లాలో వివిధ కారణాలతో ఏర్పడిన ఉప సర్పంచ్ పదవి ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జై అరుణ తెలిపారు. కష్ణా జిల్లా లో ఖాళీగా ఉన్న 17 ఉప సర్పంచ్ పదవులకు రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశముల మేరకు ఎన్నికలు నిర్వహించి, 17 మంది ఉప సర్పంచ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. సదరు ఎన్నికలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పూర్తి చేశామన్నారు. ఉప సర్పంచ్ గా ఎన్నిక కాబడిన అభ్యర్థులకు ధ్రువ పత్రాలు అందించామన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి మోపిదేవి : శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరున్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు దంపతులు గురువారం సాయంత్రం దర్శించుకొని నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు రాజబాబు, ఆలయ కార్యనిర్వహణా ధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ వేద పండితులు స్వాగతం పలికారు. మంత్రి దంపతులను ఆలయ కార్య నిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు జ్ఞాపికగా స్వామివారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ మర్యాదలతో సత్కరించారు. మోపిదేవి మండ ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు మాజీ సిడిసి చైర్మన్ రావి నాగేశ్వరరావు పాల్గొన్నారు

ఉపసర్పంచ్ పై అవిశ్వాస తీర్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ పై తోటి సభ్యులు అవిశ్వాస తీర్మానం నోటీసు గురువారం ఎంపీడీవో ఎం మరియాదేవికి అందజేశారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేసి అనంతరం గ్రామ కార్యదర్శి అనితకు కూడా నోటీసు అందజేశారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్యవర్గాన్ని సమావేశపరచి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టవలసిందిగా ఫిర్యాదులో కోరారు.

కాగా ఉప సర్పంచ్ సత్యనారాయణ తన వ్యాపారాల వల్ల ఉపసర్పంచి విధులకు న్యాయం చేయలేకపోతున్నందున ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినట్లు పంచాయతీ సభ్యులు తెలిపారు.

ఆర్‌టిసి డిస్పెన్సరీ నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి- కలక్టరేట్ (కష్ణా) : రాత్రనకా పగలనకా కష్టపడే ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉండి ఆదుకుం టుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆర్టీసీ జిల్లా డిస్పెన్సరీ నూతన భవనాన్ని మంత్రి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎండి ద్వారకా తిరుమలరావు లతో కలిసి ప్రారంభించారు .అనంతరం స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రాంగణంలోనే ఏర్పాటుచేసిన పిల్లలకు పాలిచ్చే గదిని మంత్రి ఆర్టీసీ చైర్మన్, ఎండి లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు, ఆర్టిసి జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, మచిలీపట్నం డీఎం పెద్దిరాజు, ఐసిడిఎస్ పిడి యమ్. ఎన్. వాణి పాల్గొన్నారు.

నూతన భవనం ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు, తదితరులు

బిఈడి పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : బిఈడి పరీక్షా కేంద్రాలను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బిఈడి మొదటి సెమిస్టర్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం అయ్యాయి. కష్ణా జిల్లాలో ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు. మచిలీపట్నంలో ఆంధ్ర జాతీయ కళాశాల పరీక్షా కేంద్రం ను గురువారం ఉపకులపతి ఆకస్మికంగా తనిఖీ చేసి,పలు సూచనలు చేశారు.

30,31 తేదీల్లోనూ రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి మొవ్వ : ఈ నెల 30, 31వ తారీకులు సెలవు రోజులైనా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ యధావిధిగా సాగుతాయని మొవ్వ ఇంచార్జ్ రిజిస్ట్రార్ గణేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారని గురువారం ఆయన వివరించారు. ప్రభుత్వ సెలవు దినాలైన ఆదివారం (ఉగాది), సోమవారం (రంజాన్) లలో భూమి రిజిస్ట్రేషన్ జరుగుతాయని క్రయ విక్రయదారులు ప్రభుత్వం కల్పించిన ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలోని అర్హులైన అభ్యర్థుల నుండి కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసే 4 పోస్టులకు సంబంధించి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి డిడిఎన్ నటరాజు ఒక ప్రకటనలో తెలిపారు.మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం కన్సల్టెంట్ జనరల్ ఒక పోస్టుకు గణాంకాలలో డిగ్రీ తోపాటు కంప్యూటర్ పరిజ్ఞానము 5 సంవత్సరాల అనుభవము కలిగి ఉండాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ జనరల్ పోస్ట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ జనరల్ ఒక పోస్ట్ కు కసంబంధించి సైన్సో గాని, సోషల్ సైన్స్ లో గాని డిగ్రీతో పాటు 5సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. అలాగే అకౌంటెంట్ కం డేటా ఎంట్రీ ఆపరేటర్ జనరల్ ఒక పోస్ట్ కు సంబంధించి బికాం కంప్యూటర్స్ లేదా బిఎస్సి కంప్యూటర్స్, పిజిడిసిఏ లేదా డి సి ఏ తోపాటు 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మెరిట్ ఆధారంగా జరుగుతుందన్నారు. కృష్ణా జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మచిలీపట్నం ప్రధాన కార్య స్థానంలో మాత్రమే ఉండి పని చేయాల్సి ఉంటుందన్నారు నిర్ణీత దరఖాస్తులు వచ్చే ఏప్రిల్ నెల 15వ తేదీలోగా వారి కార్యాలయానికి అందజేయాలన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు వారి కార్యాలయం నుండి ఇంటర్వ్యూ తేదీలను తెలియజేయడం జరుగుతుందన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఓ పేద విద్యార్థినికి రూ. 10 వేల ఆర్థిక సాయం గురు వారం అందించింది. మండలంలోని కేసరపల్లి శివారు వీ ఎన్ పురం కాలనీకి చెందిన కుర్మా పూర్ణ హర్షిత విజయవాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బీసీఏ డేటా సైన్సు చదువుతోంది. పేద కుటుం బం కావడంతో ఫీజు కట్టలేకపోయింది. దీంతో మానవతా సంస్థ రూ.5 వేలు, పువ్వల ఆదినారాయణ (బాబ్జీ), కర్రా వర ప్రసాద్, మడుపల్లి బాలకష్ణ మూర్తి, మామిడి రాధిక.. దాతల సహకారంతో మొత్తం రూ.10 వేల చెక్కును పూర్ణ హర్షిత తల్లి లక్ష్మికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వడ్లమూడి వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హర్షిత మానవతా సంస్థకు కతజ్ఞతలు తెలిపింది.

నూతన షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం అభివద్ధి పథంలో పయనిస్తుందని తెలపడానికి మలబార్ గోల్డ్ నూతన షోరూం ఒక ఉదాహరణ అని రాష్ట్ర భూగర్భ, గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం రాజా గారి సెంటర్ లో మలబార్ గోల్డ్ నూతన షో రూమ్ ని మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదగా ప్రారంభించారు. ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణరావు, జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకష్ణ, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, గడ్డం రాజు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పెద్ద మసీదులో సుమారు 300మందికి ఫ్రుట్స్, స్వీట్లను ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, అసోసియేషన్ అఫ్ ప్రింట్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్ జర్నలిస్టులు, మసీదు ముత్తవలి మహ్మద్ ఖాజామొహీద్దీన్, ముస్లీమ్ పెద్దలు సయ్యద్ కరీముల్లా, ఎంఏఖాజా, తదితరులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మీరాహుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పఠాన్ సైదాఖాన్, షేక్ అదాంషఫీ, పి.అల్లావుద్దీన్ ఖాన్, ముస్తాఫా, చంద్రశేఖర్, సూరా నవీన్, పఠాన్ మీరాఖాన్, రబ్బానీ, మహమ్మద్ నిహాల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలో ఉన్న భూమి స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ గ్రామంలో గల శ్రీ రంగనాయక స్వామివారి దేవస్థానానికి సంబంధించిన సంపూర్ణ హక్కు భుక్తములు గల తిరుమలగిరి గ్రామం సర్వేనెంబర్ 162/1 లో 8-20 సెంట్లు భూమిని గురువారం నందిగామ డివిజనల్ ఇన్స్పెక్టర్ జి.పవన్ కళ్యాణ్ మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి సి జయ ప్రకాష్ బాబు, జగ్గయ్యపేట పట్టణంలో వివిధ ఆలయ కార్యనిర్వహణ అధికారులు, సిబ్బంది మరియు రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో ఆక్రమణకు గురి అయినా భూమిని స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆ భూమిలో ఈ భూమి దేవాలయం సంబంధించిన భూమిని బోర్డ్ సైతం ఏర్పాటు చేశారు. త్వరలో ఈ భూమిని బహిరంగ వేలం పాట జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ నందిగామ డివిజనల్ ఇన్స్పెక్టర్ మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

పాల వ్యాన్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : పాల వ్యాన్ ఢీకొని ద్విచక్రవాహనం నడుపుతున్న యువకుడు మృతిచెందిన ఘటన పెనుగంచిప్రోలు మండలంలో గురువారం చోటు చేసుకుంది. లింగగూడెం గ్రామానికి చెందిన పులపాల పుల్లారావు (19) బైక్‌పై పెనుగంచిప్రోలు నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న పాల వ్యాను ఢీ కొట్టడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లింగగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల నాగరాజు, గ్రామ నాయకులు రామకష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ నివాళులర్పించారు.

వైసిపి మండల అధ్యక్షుడిగా గర్నెపూడి

ప్రజాశక్తి మైలవరం : వైఎస్ఆర్సిపి మైలవరం మండల అధ్యక్షులుగా గర్నెపూడి వెంకటరావు తిరిగి ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ఈ పదవిరాటానికి కారకులైన మైలవరంనియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్, దేవినేని అవినాష్, లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కషి చేస్తానన్నారు.

నెమలి హుండీల ఆదాయం రూ.14.38 లక్షలు

ప్రజాశక్తి - గంపలగూడెం: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ హుండీని గురువారం లెక్కించినట్లు సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాత్రికుల ద్వారా హుండీలోకి వచ్చిన మొత్తం ఆదాయం రూ:14,38,642లుగా, చెప్పారు. ఆ శాఖ గన్నవరం డివిజన్ అధికారి కె.అనురాధ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపులో వెండి, బంగారాలు ఏమి లేవన్నారు. ఈ లెక్కింపులో ఎస్‌బిఐ, ఆలయ సిబ్బందితో పాటు శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నందిగామ ఎంపిపిగా రమాదేవి ఏకగ్రీవం

ప్రజాశక్తి - నందిగామ : మండల పరిషత్ అధ్యక్షురాలిగా వైసిపికి చెందిన పెసరమల్లి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, నందిగామ మాజీ ఎంఎల్‌ఎ జగన్ మోహన్‌రావు ఎంపిక చేసిన కమ్మవారిపాలెం ఎంపిటిసి పెసరమల్లి రమాదేవిని గురువారం ఎంపిపిగా ఎంపిటిసి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నందిగామ మండల పరిషత్ అధ్యక్షురాలిగా గతంలో పని చేసిన (కేతవీరునిపాడు ఎంపిటిసి) అరిగెల సుందరమ్మ వ్యక్తిగత, అనారోగ్య కారణాలతో రాజీనామా చేయడంతో... ఇన్చార్జి ఎంపీపీగా ఇప్పటివరకు అడవిరావులపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఆకుల హనుమంతరావు (రంగా) బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల ఎన్నికల సంఘం ఖాళీగా ఉన్న మండల పరిషత్-జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ చేయడంతో నందిగామ ఎంపీపీ స్థానానికి గురువారం ఎన్నిక నిర్వహించారు. నందిగామ మండల పరిషత్ పరిధిలో 14 మంది ఎంపీటీసీలు ఉండగా గత ఎన్నికల్లో 13 మంది వైసిపి తరపున గెలిచారు. వారిలో ఒకరు మాత్రమే కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం టిడిపిలో చేరారు. సంఖ్యాబలం లేకపోవడంతో నేటి ఎన్నికకు అధికార పార్టీ గైర్హాజరు కావడంతో మిగిలిన 12 మంది వైసిపి తరపున ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు నిర్ణయించిన అభ్యర్థి పెసరమల్లి రమాదేవిని ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ లక్ష్మి, నందిగామ తహశీల్దారు సురేష్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కుట్రలతో చైర్మన్ స్థానం దక్కించుకున్నారు : అరుణ్‌కుమార్

ప్రజాశక్తి - నందిగామ : ఇటీవల నందిగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలోనూ అధికార కూటమి పార్టీకి తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో వైసిపి కౌన్సిలర్లను ప్రలోభాలకు, కుట్రలకు గురిచేసి టిడిపిలో చేర్చుకొని చైర్మన్ స్థానాన్ని దక్కించుకున్నారని... అది వైసిపి వేసిన భిక్ష అని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ దుయ్యబట్టారు .గురువారం నందిగామ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో ఎంఎల్సి మ్నొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఇదే ఎత్తుగడను మండల పరిషత్ ఎన్నిక లోనూ కొనసాగించాలని అధికార టిడిపి ప్రలోభాలకు, కుట్రలకు గురి చేసి ఎంపిపిని తమ ఖాతాలో వేసుకోవాలని కుట్రలు చేసినప్పటికీ, ఒక్క వైసిపి ఎంపిటిసి కూడా లొంగక పోవడంతో కూటమి పార్టీల కుట్రలు ఫలించలేదని తెలిపారు. అధికార పార్టీ నుండి ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ, ప్రలోభాలకు గురికాకుండా వైసిపికి అండగా నిలిచిన ఎంపిటిసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి తీరు అందరికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, జడ్పీటీసీ గాదెల బాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు స్టాలిన్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

సదరన్ క్యాంపులో సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

పట్టణంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో గురువారం సదరన్ క్యాంపు వద్ద వైసిపి నాయకులతో కలిసి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వికలాంగులు, వృద్ధులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎండాకాలంలో సమయం 11 గంటలవుతున్నా సర్వర్ సమస్యతో సదరన్ క్యాంప్ మొదలవడం లేదన్నారు. వృద్ధులు వికలాంగులు వేసవికాలం ఎండ తాకిడికి ఇబ్బంది పడుతున్నారు. ఈ సదరన్ క్యాంపుకి వచ్చిన వికలాంగులు, వృద్ధులకు వీల్‌చైర్లు ఏర్పాటు చేసి, కేవలం ఒక్క డాక్టర్ కాకుండా ఇద్దరు, ముగ్గురు డాక్టర్ల తోటి ఉదయం 9 గంటల నుంచి 12 గంటల లోపల పూర్తయ్యేలాగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, లింగగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల నాగరాజు, పట్టణ యువజన విభాగ కార్యదర్శి గోట్టిపాల సురేష్ పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారించాలి : రుద్రరాజు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సువార్త బోధకుడు పగడాలా ప్రవీణ్ కుమార్ (46) మరణం తనను తీవ్రంగా కలచివేసిందని ఈ ఘటనపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ చేయించాలని సీడబ్ల్యూసి సభ్యుడు గిడుగు రుద్రరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై సమగ్ర విచారణ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని తూర్పు గోదావరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ను కోరారు. అదేవిధంగా పాలక పార్టీలో రాజకీయ అధికారాల ఒత్తిడికి తలొగ్గొద్దని జిల్లా ఎస్పీని అభ్యర్థించారు. విచారణను పారదర్శకంగా నిర్వహించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పాస్టర్, క్రైస్తవ సమాజాన్ని ఆందోళన చేసిన తరువాత మాత్రమే తీవ్రంగా తీసుకుందన్నారు. లేకపోతే పోలీసులు రోడ్డు ప్రమాదంగా ప్రకటించడం ద్వారా చేతులు కడిగేసుకునేవారని ఆరోపించారు. గోదావరి జిల్లాలు శాంతియుత, లౌకిక సంస్కృతికి ప్రసిద్ధి చెందాయని దురదృష్టవశాత్తు రాష్ట్రంలో ఎన్డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో రోజు రోజుకు అవాంఛనీయ ఘటనలు పెరుగుతున్నాయన్నారు. క్రైస్తవ సమాజ నాయకులు కూడా ప్రవీణ్ మరణంపై సందేహాలను లేవనెత్తారని గుర్తుచేశారు. ప్రమాద స్థలం నుండి సిసిటివి ఫుటేజీని సమీక్షించడంతో పాటు అన్ని కోణాల్లోనూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిజిపిని గిడుగు రుద్రరాజు కోరారు.

ఖరీఫ్ సాగుపై సమావేశం

ప్రజాశక్తి - తిరువూరు :

తిరువూరు మండలంలో రానున్న ఖరీఫ్ సీజన్లో పంటల సాగుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి గురువారం సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వ్యవసాయాధికారి పి.పద్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వ్యవసాయ, వెలుగు, ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలు, సాగునీటి యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు, కలుపు నివారణ తదితర అంశాలపై ఏవో సిబ్బందికి సూచనలిచ్చారు. మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షల అనంతరం నేల స్వభావం, పోషకాలను అనుసరించి విత్తన ఎంపిక, విత్తన శుద్ధి ప్రక్రియలను రైతులకు తెలియజేయాలని రైతుసేవా కేంద్ర సిబ్బందికి పద్మ సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రాజశ్రీ, ఏపీఎం శేఖర్, ప్రకృతి సేద్యం విభాగ సిబ్బంది సతీష్, వాణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ ఏకగ్రీవం

ప్రజాశక్తి - వత్సవాయి : పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని ఎప్పటికీ మర్చిపోమని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మంగోల్లు గ్రామంలో గురువారం జరిగిన ఉప ఎన్నికలో గ్రామ ఉప సర్పం చ్‌గా మెట్టెల పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా ఆమెను గ్రామ సచివాలయంలో అభి నందించి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం కిరణ్, బొల్లం హనుమంతరావు, సింగార వెంకటేశ్వర్లు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, నెల్లూరి రాంబాబు, అన్నెపాక రవీంద్ర, షేక్ సైదులు, మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : ప్రతి చిన్న విషయంలో ఏమి జరుగుతుందో అని ఉత్కంఠ రేపే గ్రామాల్లో తుమ్మలపాలెం గ్రామం ఒకటి. ఆ గ్రామంలో గురువారం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికలో ఏకగ్రీవంగా సభ్యులందరూ కలసి నండూరి బేబీని ఎన్నుకున్నారు. ముందు కొంత ఉత్కంఠత రేపినప్పటికీ ప్రశాంతంగా ఎన్నిక ముగిసింది. తుమ్మలపాలెం ఉప సర్పంచ్‌గా నండూరి బేబీ ఏకగ్రీవ ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి మనోజ్ ప్రకటించారు. అధికారిక ధ్రువీకరణ పత్రాన్ని నండూరి బేబీకి రిటర్నింగ్ అధికారి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మ రమణ, కార్యదర్శి సరోజ బాయ్ ఉప సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో గురువారం తిరుపతమ్మకు వచ్చిన కానుకల హుండీలు లెక్కించారు. ఫిబ్రవరి 4 నుండి మార్చి 27 వరకు 52 రోజుల పాటు వచ్చిన విరాళాలను లెక్కించగా రూ.87,48911లు వచ్చినట్లు జూపూడి టెంపుల్స్ కార్యనిర్వహణ అధికారి చీ రవీంద్ర బాబు తెలిపారు. అనివేటి మండపంలో కమిషనర్ వారి సర్క్యులర్‌తో ఉత్తర్వులు మేరకు విదేశీ నగదు యూఎస్ఏ 202 డాలర్లు, యూరో 10, న్యూజిలాండ్5, ఫౌండ్స్ 20, మిశ్రమ బంగారం 035-550, మిశ్రమ వెండి 620-000, వచ్చినట్లు తెలిపారు. **వేలం :** ఆలయం వద్ద సంవత్సరకాలంలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించగా రూ.27 లక్షల 48 వేలు ఆదాయం వచ్చినట్లు ఇఒ కిషోర్ కుమార్ తెలిపారు. ఆలయంలో ఫొటోలు తీసుకునేందుకు హక్కును రూ.8.50 లక్షలకు కె.శ్రీనివాసరావు, చాపలు అద్దెకిచ్చే హక్కును రూ.88 వేల రూపాయలకు కె.అజయ్ కుమార్, యాత్రికుల సామాన్లు పాదరక్షలు భద్రపరిచే హక్కును మూడు లక్షలకు జి.గోపీనాథ్, నూతనంగా నిర్మించిన సులభ కాంప్లెక్స్ నిర్వహణ హక్కును 8.12 లక్షలకు ఎన్.సురేష్ దక్కించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో 20 దుకాణాల నిర్వహణకు వేలంలో 6.98000 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు తెలిపారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు సమస్యల్లో ఒకటైన కార్మికులకు పండగ బోనస్1000. రూపాయలు ఇవ్వడం సంతోషకరమని, మిగిలిన రెండు సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హెల్త్ అలవెన్స్ 6000 రూపాయలు, సమ్మె కాలంలో జీతం. కూడా ఏప్రిల్ నెలలో ఇచ్చే జీతాలతో పాటు వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం సిఐటియు నాయకులు మస్తాన్వలి , తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు వెంకటరెడ్డి, బిక్షాలు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సహకారంతో రూ.కోటి ఏడున్నర లక్షలతో 18 నూతన సీసీ రోడ్లు నిర్మించినట్లు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తెలిపారు. గురువారం చల్లపల్లి సాయి నగరులో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ.4.50 లక్షలు ఉపాధి పథకం నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ కృష్ణకుమారి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, వార్డు సభ్యురాలు బలే మధుర మీనాక్షి పాల్గొన్నారు.

బౌద్ధ మ్యూజియం సందర్శన

ప్రజాశక్తి ఘంటసాల : పురాతన ఒడరేవులు, బౌద్ధ చిహ్నాలపై పరిశోధన చేస్తున్న కలకత్తా లోని రీసెర్చ్ స్కాలర్ సంస్థకు చెందిన స్మితా హల్దార్ గురువారం ఘంటసాల వచ్చి బౌద్ధ చిహ్నాలు వున్న ఎర్మమ్మ పొత్ళు, కోట దిబ్బలు, బౌద్ధ స్తూపం, మ్యూజియం తదితర బౌద్ధ అవశేషాలు వున్న ప్రదేశాలు పరిశోధించారు. ఘంటసాల ఒకనాటి ఓడరేవు అనే కోణములో కూడా పరిశోధించారు. ఆమె రీసెర్చ్ కి సహకరించడానికి రేపల్లెకు చెందిన శాసన పరిశోధకులు డాక్టర్ బెల్లంకొండ రమేష్ చంద్ర, ఒంగోలుకు చెందిన చరిత్ర ఉపన్యాసకులు ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొండా శ్రీనివాసులు, పాండిచ్చేరి యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బి రామచంద్రా రెడ్డి ఆమెతోపాటు రీసెర్చ్ లో పాల్గొన్నారు. ఈ బందానికి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మ్యూజియం సిబ్బంది సహకరించి బౌద్ధ క్షేత్రం విషయాలను వాళ్ళకి తెలియజేశారు.

విద్యార్థినికి ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-గన్నవరం : దాతల సహకారాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గన్నవరం మాజీ ఎఎంసి ఛైర్మన్ పొట్లూరి బసవరావు సూచించారు. కేసరపల్లి తూర్పు పేటకు చెందిన బి ఫార్మసీ విద్యార్థి వేమూరి వైష్ణామతకు విద్య అవసరాలు నిమిత్తం గా గ్రామ ఉపసర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో బసవరావు చేతుల మీదగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరు విద్యకు దూరం కాకూడదని నిరుపేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ,ఈ కార్యక్రమంలో

గ్రామ సర్పంచ్ చేబ్రోలు మౌనిక, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజులపాటి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

లారీడ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - గుడివాడ : ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల చనిపోయిన లారీ యజమాని రసూల్ ఖాన్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.35వేలు అందజేసినట్లు గుడివాడ లారీ ఓనర్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక 11వ వార్డులోని రసూల్ ఖాన్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందడంతో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అడుసుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతిచెందిన రసూల్ ఖాన్ తల్లి రూ.16,116, భార్యకి 17,500 రూపాయలు

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

అంద జేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ గోళ్ల శివ, సభ్యులు ఆవుల రఘు, అడ్డాల నాని, మైనేని ఆనంద్, మణికంఠ, టిడిపి నాయకులు సయ్యద్ జబీన్, బిస్మిల్లా, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో 20 రోజులుగా పంచాయతీ వాటర్ రావట్లేదని గ్రామస్తులు గురువారం ఆందోళన నిర్వహించారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటి సమస్య త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకుడు బర్రె లెనిన్, వీరంకి రామారావు పామర్తి ప్రభ పాల్గొన్నారు.

అవనిగడ్డ మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం పాలకవర్గ సభ్యుల అలకతో వాయిదా పడింది. ముఖ్యంగా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బీసీ వర్గాల సబ్సిడీ లోన్లకు సంబంధించి పాలకవర్గ సభ్యులకు సంబంధించిన ఎవరికి అవకాశం లేకపోవడంతో దీనిపై ఎంపీడీవోను నిలదీసినట్లు సభ్యులు తెలిపారు. మండలానికి కేటాయించిన యూనిట్లలో తమకు కూడా భాగస్వామ్యం కావాలని తాము కూడా ప్రభుత్వంలో భాగము అయినందున ప్రజాప్రతినిధులుగా తమను ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారితనంగా ఉండవలసి ఉంటుందని తెలిపారు. అందువల్ల కేటాయించిన యూనిట్లలో తమకు 20 శాతం కేటాయించే విధంగా కూటమి ప్రభుత్వానికి సూచించాలని పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. దీనితో సమావేశం వాయిదా పడింది. అయితే మధ్యాహ్నం రెండు గంటలకే సర్వసభ్య సమావేశం ఉంటుందని ముందుగా అందరికీ సమాచారం ఇచ్చిన మండల పరిషత్ వారు వివిధ శాఖలకు చెందిన అధికారులు వచ్చినప్పటికీ నాలుగున్నర గంటల వరకు సమావేశం వాయిదా విషయాన్ని అధికారులు ప్రకటించకపోవడంతో ఆయా శాఖల అధికారులు వెళ్లిపోయారు.

సజావుగా భూసర్వే : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు : భూసర్వేకు సంబంధించి 300 మంది రైతుకు సర్వే నోటీసులు అందించామని గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం అన్నారు. మండలంలోని పెద్ద ఆవుటపల్లి విఆర్ఓ కార్యాలయంలో గురువారం జరిగిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా హాజరైన బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామంలో ని రైతులు ఇప్పటివరకు 300 మంది రీ సర్వే కోరగా నోటీసు లు జారీ చేశామని ఇంకా కొంత మంది రైతులు రీ సర్వే కోరుతున్నారని అన్నారు. ఎవరికీ ఏ విధమైన సందేహాలు ఉన్నా స్థానిక విఆర్ఓ కార్యాలయంలో కానీ ఉంగుటూరు మండల కార్యాలయంలో కానీ సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా డిఎస్ఎల్ఆర్ఓ జోషిలా, ఉంగుటూరు తహశీల్దార్ జె విలమలాకుర్తి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఉంగుటూరు నరసింహారావు పాల్గొన్నారు.

అవకతవకలపై దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : మచిలీపట్నం మండలం లోని గోకవరం ప్రాథమిక సహకార పరపతి సంఘంలో జరిగిన, వచ్చిన అవకతవకలు అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అదే సందర్భంలో అన్యాయానికి గురయిన రైతులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుండి మురుగు కాలవలు, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా పని చేయకపోవడంతో రైతులు పంటలు నష్టపోతున్నారని, వెంటనే డ్రైనేజీకి పనులు చేపట్టి, పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె. శివ నాగేంద్రం , లంకదాసుల అజయ్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.

తూటుకాడ తొలగింపు

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం దృష్టికి వచ్చిన సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలపగా పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు. తాడిగడప కార్మిక నగర్ 2లో కొత్తగా పంట కాలం మీద వంతెన నిర్మించగా వంతెన వేయడానికి అడ్డంగా పెద్ద మట్టి దిబ్బ వేయగా నీరు పారక పంట కాలవలో చెట్లు తూటి కాడ మెలిసి దోమలు విపరీతంగా పెరిగిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను సిపిఎం నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అసిస్టెంట్ కమిషనర్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది వచ్చి పంట కాలవ వద్ద చెట్లనునరికించి శుభ్రం చేయించారు. అలాగే ప్రొక్లైన్ తీసుకొచ్చి వంటకాలవంత బాగు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిపిఎంనాయకులు. ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరు పాత లక్ష్మి, మారోజు చిదానందం పాల్గొన్నారు

పదోన్నతిపై అభినందనలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్గా పని చేస్తున్న ఎం.రవికి ఎస్టీవోగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొవ్వ ఎస్టీవోగా వెళుతున్న రవిని గురువారం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యాలయంలో నాయకులు దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు వి.సాంబశివరావు మాట్లాడుతూ ఉద్యోగులకు తనవంతు సహకారాన్ని అందించారని చెప్పారు. ఎస్టీవో నాగరాజు, హరీష్, విజయకుమార్, కిషోర్ నాయకులు దామెర సీతారామయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నారాయణరావు నగర్‌లో ఉపాధి హామీ పథకం నిధులతో మూడు మీటర్ల వెడల్పు 230 మీటర్ల పొడవు సీసీ రోడ్డును నిర్మాణం చేశారు. విద్యుత్ స్తంభాన్ని తొలగించ కుండా సీసీ రోడ్డు నిర్మాణం చేయటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్డుకు

మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటంతో వాహనాలు స్తంభాన్ని ఢీకొట్టే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిన్న కార్లు ఆటోలు తిరిగే ఈ రహదారి లో జరగరానిది ఏదైనా జరిగితే పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, కమిటీ సభ్యులు మహమ్మద్ కరిముల్లా సీసీ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు

పమిడిముక్కల మండలంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, ఖరీఫ్ 2025 కార్యాచరణ ప్రణాళికపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచురల్ ఫార్మింగ్ అసోసియేట్ వై శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులను ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఐసిఆర్‌పిలు ఘన జీవామతం, ద్రవ జీవామతం తయారు చేసి చూపించారు. విఎఎలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, డిస్ట్రిక్ట్ మోడల్ మేకర్ ట్రైనర్ నిర్మల, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : రైతులు ప్రకృతి వ్యవసాయంలో భాగస్వాములు కావాలని డిస్ట్రిక్ ప్రాజెక్ట్ మేనేజర్ (డిపిఎం) పార్థసారథి అన్నారు. మండల కేంద్రం రైతు సేవా కేంద్రం లో 2025 ఖరీఫ్ సీజన్, ప్రకృతి వ్యవసాయంపై సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిపిఎం పార్థసారథి మాట్లా డుతూ రైతులు ఏ విధమైన రసాయన ఎరువును వాడకుండా సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాల న్నారు. మండల వ్యవసాయ శాఖాధికారి హరీష్ కుమార్, డివిజన్ మాస్టర్ ట్రైనర్ ఎం సులోచన, ఎఇఓ దుర్గా నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడి వాడ మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో రూరల్ మండలంలోని పలు గ్రామాల డిఆర్‌డిఏ, ఎపిసిఎన్ఎఫ్ సభ్యులతో ప్రకృతి వ్యవ సాయంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ రమాదేవి మాట్లా డుతూ డ్వాక్రా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం ఇక్కపై గ్రామ స్థాయిలో అమలు చేయాలన్నారు.సార్వత్రిక సూత్రాలు, ప్రకృతి వ్యవసాయం విధానాలపై పలు గ్రామాల విఒ ఏలకు శిక్షణ ఇవ్వా లన్నారు. మండల వ్యవసాయాధికారి అనంతలక్ష్మీ, ఏఈఓ అనిత పాల్గొన్నారు.

కురుక్షేత్ర 2కె-25 బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు క్రమశిక్షణ, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో పాటు తద్వారా ఉపాధి, వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో కురుక్షేత్ర 2కె25 మెగా ఈవెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. కళాశాలలోని సెమినార్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 28న శుక్రవారం ఉదయం సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే కురుక్షేత్ర ఈవెంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య పోటీతత్వం పెంపొందించేందుకు గత 28 సంవత్సరాలుగా కురుక్షేత్ర ఈవెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేస్ సి జంపాల మాట్లాడుతూ, బిజినెస్ క్విజ్, స్టాక్ మార్కెట్ గేమ్, యంగ్ మేనేజర్, మార్కెట్ మేకర్స్, హెచ్ఆర్ ఈవెంట్, న్యూ ఐడియా కాంటెస్ట్, డ్యాన్స్, ట్రెజర్ హంట్, మిస్టర్ అండ్ మిసెస్ కురుక్షేత్ర వంటి అంశాల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ మెగా ఈవెంట్‌కు రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి సుమారుగా 600 మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. విలేకరుల సమావేశంలో కురుక్షేత్ర ఈవెంట్ సమన్వయకర్త డాక్టర్ ఎండీఎస్ రహమాన్, అధ్యాపకులు డాక్టర్ ఎస్.బి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, ఎ.ఎస్.ఎన్.లక్ష్మి, డాక్టర్ కె.అరుణ్‌కుమార్, విద్యార్థులు తేజేశ్వరరావు, కళ్యాణ్, భాను, పూజిత, లిఖిత, భాగ్య, తేజశ్విని, భువనచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న నాయకులు

నేడు చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : ఇళ్లు, ఇళ్ల స్థలాల సాధన కోసం ఈ నెల 28న జరిగే చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కృష్ణలంక 22వడివిజన్‌లో సిపిఎం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు మాట్లాడూతూ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పేదలు, మధ్యతరగతి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బ్రమరాంభపురం ఇళ్లకు రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించాలని అన్నారు. ప్రభుత్వం ఇళ్ల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. ఈ నెల 18వ తేదీ నుంచి వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహించామన్నారు. డివిజన్‌లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాయల లక్ష్మణరావు, తూబాటి తాండవ కృష్ణ వాజా శ్రీనివాసరావు, పి.కొండ కె.ఆనంద్, సూరిబాబు పాల్గొన్నారు.

నాలా చట్టం రద్దుపై హర్షం

క్రెడాయి అధ్యక్షులు బాయన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి.రాంబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్స్ అసెస్‌మెంట్ (నాలా) చట్టాన్ని రద్దు చేసిన నిర్ణయాన్ని హర్షిస్తోందని క్రెడాయి అధ్యక్షులు బాయన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి.రాంబాబు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ చారిత్రాత్మక సంస్కరణ రియల్ ఎస్టేట్ రంగానికి ఆర్థిక, పరిపాలనా భారాన్ని తగ్గించేందుకు తోడ్పడుతుందని అన్నారు. భూ మార్పిడి ఖర్చుల భారం డెవలపర్లు, ప్రజలపై అధికంగా పడుతుందనే అంశాన్ని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ నిరంతరంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లింది. దీనికి ఫలితంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నాలా చట్టం రద్దు నిర్ణయం భూ యజమానులు, ఆస్తి అభివృద్ధికారులపై పడే భారం తగ్గించడంతో పాటు, డెవలప్‌మెంట్ ప్రాసెస్‌ను వేగవంతం చేస్తుందని తెలిపారు. భూ మార్పిడి ఛార్జీల తొలగింపుతో పెట్టుబడులు పెరిగి, రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. 'ఈ కీలక సంస్కరణ ద్వారా హౌసింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు మరింత చౌకగా అందుబాటులోకి వస్తాయి. దీని ప్రభావం గృహ కొనుగోలుదారులు, సమగ్ర సమాజంపై సానుకూలంగా ఉంటుందని క్రెడాయ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సంస్కరణ ఆర్థిక కార్యకలాపాలను, పట్టణ అభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు భూమి వినియోగంలో ముఖ్యమైన ఆర్థిక అడ్డంకిని తొలగిస్తుందని వారు వెల్లడించారు.

30న అండర్-7 కృష్ణా జిల్లా చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 30న పోరంకిలోని విజ్ఞాన భారతి హైస్కూల్‌లో కృష్ణా జిల్లా బాల బాలికల చెస్ పోటీలు జరుగుతాయని టోర్నమెంట్ డైరెక్టర్ రేణుక తెలిపారు. పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అండర్ - 7 బాల, బాలికలకు నిర్వహించే ఈ పోటీలు ఓపెన్ టోర్నమెంట్ అని తెలిపారు. బాల, బాలికల్లో మొదటి రెండు స్థానాలు నిలిచిన వారు ఏప్రిల్‌లో జరిగే అండర్ బి7 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఓపెన్ టోర్నమెంట్‌లో మొత్తం రూ.5వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఏజ్ గ్రూప్‌లోనూ మొదటి రెండు స్థానాలు సాధించిన వారికి ప్రత్యేక బహుమతుల ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 29 లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9700 775 220 లేదా 9247 153 387 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

చిరు వ్యాపారులపై కక్ష సాధింపు మానుకోవాలి: సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : చిరు వ్యాపారస్తులపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని లేనిపక్షంలో చిరు వ్యాపారస్తుల సత్తా ఏమిటో చూపిస్తారని సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు హెచ్చరించారు. గురువారం ప్రకాష్ నగర్ సెంటర్ వద్ద ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటామని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల నుండి చిరు వ్యాపారస్తులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతూ కండ్రిక, రాజీవ్ నగర్‌తో పాటు అనేక ప్రాంతాలలో చిరు వ్యాపారస్తులను తొలగించారని అన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే దౌర్జన్యాలకు దిగుతున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం ఇదే పద్ధతిని అవలంబిస్తే ప్రజలుగద్దె దింపారని అన్నారు. ఇప్పటికైనా హాకర్లపై కక్ష సాధింపు చర్యలు మానుకొని అందరికీ గుర్తింపు కార్డులివ్వాలని, ప్రభుత్వం ఆర్థికంగా ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు. ఈ నెల 29న (శనివారం) అలంకార్ ధర్నా చౌక్ వద్ద జరిగే మహాధర్నాలో చిరు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హకర్స్, తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్య దర్శులు బెవర వెంకటేశ్వరరావు, (భూలోకం) సిహెచ్.మురళి, నగర నాయకులు బాలబొమ్మలక్షణ, పి.సాంబిరెడ్డి, స్థానిక చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుర్గారావు

నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా విద్యాసాగర్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నంద్రు బాబు విద్యాసాగర్ విజయం సాధించారు. 153 ఓట్లకు 150 ఓట్లు పోలైనాయి. బాబు విద్యాసాగర్‌కు 84 ఓట్లు రాగా, ప్రత్యర్థి న్యాయవాది పివి.నరసింహారావుకు 66 ఓట్లు రాగా 18 ఓట్లు మెజారిటీతో బాబు విద్యా సాగర్ విజయం సాధించారు. గురువారం నందిగామలో బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగాయి. 98 శాతం పోలింగ్ నమోదైంది. నందిగామ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పదవికి సుదీర్ఘ కాలం 25 సంవత్సరాల తర్వాత ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు నందిగామ కోర్టు ఆవరణలో నిర్వహించారు.ఎన్నికల అధికారిగా టి వి ఎస్ ఎస్ శర్మ వ్యవహరించారు. శర్మ మాట్లాడుతూ ఈ బార్ అసోసియేషన్ ఓటు హక్కు కలిగిన వారు 153 ఓట్లకు గానూ 150 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్‌గా వరదబోయిన విజయ్ విజయం సాధించారు. బార్ జనరల్ సెక్రెటరీగా ఇండిపెండెంట్‌గా అద్దంకి మణిబాబు విజయం సాధించారు. న్యాయవాది కన్నెకంటి జీవరత్నం మాట్లాడుతూ నందిగామలో న్యాయవాదుల చరిత్రలో పూర్తిస్థాయి ఓటు హక్కు వినియోగించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు నందిగామ కోర్టు న్యాయవాదులు విజయం ఉందని నూతనంగా అధ్యక్ష పదవికి ఎన్నికల్లో గెలిచిన విద్యాసాగర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా విద్యాసాగర్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల సాధనకు తన వంతు కృషి చేస్తామని, ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి నా సహాయ సహకారాలు ఉంటాయని జూనియర్స్, సీనియర్ లాయర్స్ అందర్నీ కలుపుకొని పోతానని నాకు సహకరించిన కోర్టు సిబ్బందితో సహా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదులు సంబరాలు చేసుకుంటా బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.

నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయం సాధించినబాబు విద్యా సాగర్

సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పంజాబ్‌లోని లుధియానాలో 27 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న 18వ సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు చైర్మన్ డి.నవీన్ కుమార్, అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జట్టు సభ్యుల వివరాలు ఎలా ఉన్నాయి. బాలుర విభాగంలో పీ.వి.చిన్మాస్, టి.సన్నీ, షేక్ తాంజీల్, షేక్ గౌస్ మొహిద్దీన్, ఎన్.క్రిష్ ధరణ్ రెడ్డి, ఎస్.ఈశ్వర్ హితేష్, ఎస్.యోజిత్ నాథ్, టి.కార్తికేయ, బాలికల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, ఎమ్.లిల్లీ గ్రేస్, టి.సంహిత, జి.నిత్య, బి.కుందన మైత్రి, జె.వి.ఎన్.కె.సనాతన, పీ.పుష్పలత, ఎమ్.వి.డి.చిలకమ్మలు ఎంపికయ్యారు.

హోం మంత్రిని కలిసిన రైతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని బి కన్వెన్షన్ హాల్లో గురువారం సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంలో నష్టపోయిన రైతులు కలిశారు. తమ గోడు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా తాము కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో తమ పంట అగ్నికి ఆహుతై లక్షలాది రూపాయలు నష్టపోయామని తమకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ తాను ఈ ఘటనపై విచారించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

జాతీయ పోటీలకు ఎల్‌హెచ్ఆర్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - మైలవరం : జాతీయ అంతర్ విద్యాలయాల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కృష్ణ యూనివర్సిటీ తరపున స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ రవి గురువారం తెలిపారు. ఈనెల 29 నుంచి తమిళనాడులో అలగప్ప యూనివర్సిటీలో జాతీయ అంతర్ విద్యాలయాల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో తమ కళాశాలలో చదువుతున్న కె.భువనేశ్వరి, కె.రమాదేవి పాల్గొంటారన్నారు. గతవారం విజయవాడలో నిర్వహించిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో వీరు ఎంపికయ్యారన్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన వీరిని ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నెస్వామి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.